# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

పత్రికా ప్రకటన. తేదీ.15.08.2025.

**79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన**

**ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్. గారు**

79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ది.15.08.2025వ తేదీన ఎన్.టి.ఆర్. పోలీస్ కమిషనర్ వారి కార్యాలయం నందు **పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు, ఐ.పి.ఎస్., గారు** జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించడం జరిగింది.

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గారు... ఎన్.టి.ఆర్.జిల్లా నగర పోలీస్ కమిషనరేట్ నందు విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేస్తూ, ఎందరో త్యాగమూర్తుల త్యాగఫలితమే ఈ స్వాతంత్ర్యమని, వారి త్యాగఫలాన్ని మన భారతీయులందరు ఇప్పుడు ఆనందంగా అనుభవిస్తున్నామని, ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధులను గుర్తు చేసుకుంటూ వారిని స్ఫూర్తిగా తీసుకొని ఎల్లవేళలా దేశ సేవకు మరియు ప్రజల సేవకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. అనంతరం అధికారులు మరియు సిబ్బందికి మిఠాయిలు అందించినారు.

ఈ కార్యక్రమంలో డి.సి.పి.లు శ్రీమతి కె.జి.వి.సరిత ఐ.పి.ఎస్., గారు, శ్రీ కె.తిరుమలేశ్వర రెడ్డి ఐ.పి.ఎస్.గారు, శ్రీ ఏ.బి.టి.ఎస్. ఉదయరాణి ఐ.పి.ఎస్., గారు, శ్రీ ఎస్.వి.డి.ప్రసాద్ గారు. ఎ.డి.సి.పి.లు, ఎ.సి.పి.లు పోలీస్ అధికారులు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐ.లు, సిబ్బంది, పోలీస్ కమీషనరేట్ కార్యాలయ పరిపాలనా విభాగంలో విధులు నిర్వహిస్తున్న అధికారులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

-- XX --